since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: మంఖాల దాసు

www.timesofvartha.com

తెలంగాణ గురువారం, 23 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 167 పేజీలు 08 వెల : 6/-

## పథకాలు అందకుంటే

# నిలదీయండి



- కేసీఆర్ హయాంలోనే మూసీ పునరుజ్జీవం
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ సమాధానం చెప్పాలి
- ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మూసీ ప్రక్షాళన పేరుతో చేపట్టే ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నదని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. మూసీ ప్రాజెక్టు పేరిట ధనాన్ని దోచి, ఢిల్లీకి కప్పం కట్టేందుకు కుయుక్తులు పన్నుతుందని ధ్వజమెత్తారు. మూసీ పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ సమీపంలో ఉన్న కొండపోచమ్మ సాగర్‌ను వదిలి, దూరంగా ఉన్న మల్లన్న సాగర్ నుంచి మూసీ-గోదావరి అనుసంధానం చేస్తామని ప్రభుత్వం అనడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం కాంట్రాక్టర్ల కోసమే ఈ ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు. అందుకే అనుసంధాన ప్రాజెక్టు వ్యయం రూ.7,500 కోట్లకు పెంచారని తెలిపారు. దీనిపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం ఆమె యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ చేశారు. కొండపై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే మూసీ ప్రక్షాళన మొదలైందని, మూసీని గోదావరితో అనుసంధానం చేయాలని ఆనాడే భావించామని చెప్పారు. కేసీఆర్ హయాంలో 36 నీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన అంటూ పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపిస్తున్నదని మండిపడ్డారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అన్యాయం జరుగుతున్నదని కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తంచేశారు.

మిగతా 8లో..



## భార్యను ముక్కలుగా కోసి..

# కుక్కర్‌లో ఉడికించి..

### ఓ భర్త దారుణం.. ఆమె ప్రవర్తనపై అనుమానంతోనే ఘోరం

### ఉడికిన ముక్కలను 3రోజులు ఎండబెట్టి.. దంచిన దుర్మార్గుడు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కట్టుకున్న భార్యను కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపి, అదే కత్తితో ఆమె మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడా భర్త! ఆ ఖండిత భాగాలను కుక్కర్‌లో వేసి, ఉడికించి.. ఆ ముక్కలను మూడు రోజుల పాటు ఎండబెట్టి.. రోకలితో దంచాడు! ఆ పొడిని తీసుకెళ్లి ఓ చెరువులో పడేశాడు! ఒళ్లు గగుర్పాటుకు గురిచేసేలా ఉన్న ఈ ఘోరం రాచకొండ పరిధిలోని హైదరాబాద్ మీర్‌పేట్‌లో వెలుగుచూసింది. భార్య ఎవరితోనో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానంతోనే అతడింతటి ఘోరానికి పాల్పడ్డాడు. నిందితుడు ఆర్మీలో పనిచేసి రిటైర్ అయిన 39 ఏళ్ల గురుమూర్తి! అతడి స్వస్థలం ఏపీలోని ప్రకాశం జిల్లా తూప్రాన్. పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. గురుమూర్తి, 13 ఏళ్ల క్రితం ప్రకాశం జిల్లాకే చెందిన ఉప్పాల వెంకటరమణ-సుబ్బమ్మ దంపతుల కుమార్తె వెంకట మాధవిని పెళ్లి చేసుకున్నాడు. వారికి పాప (10), బాబు (7) ఉన్నారు. రెండేళ్ల క్రితం గుర్తుమూర్తి ఉద్యోగ విరమణ చేశాడు. కంచన్‌బాగ్‌లోని ఓ సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్నాడు. కుటుంబం మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ శ్రీవెంకటేశ్వరనగర్ కాలనీలో ఓ అద్దె ఇంట్లో ఉంటోంది. కొన్నాళ్లుగా భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న గురుమూర్తి, తరచూ గొడవపడుతూ తీవ్రంగా వేధిస్తున్నాడు. ఈనెల 13న కూడా భార్యతో గొడవపడి.. ఆమెను కత్తితో పొడిచి చంపాడు. ఆ మృతదేహాన్ని ముక్కలుగా కోసి.. కుక్కర్‌లో ఉడకబెట్టి, ఆ అవశేషాలను మూడు రోజుల పాటు ఇంట్లోనే ఎండబెట్టి.. దంచి.. ఆ పొడిని బకెట్‌లో వేసుకొని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. భార్యను హత్య చేసిన మూడు రోజుల తర్వాత 16వ తేదీన గురుమూర్తి, నగరంలోనే మరోచోట ఉంటున్న తన అత్తగారైన సుబ్బమ్మకు ఫోన్ చేశాడు. మాధవి తనతో గొడవపడి ఇంట్లోంచి వెళ్లిపోయిందని నమ్మించాడు. అదేరోజు ఆమెతో కలిసి మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా భార్యను

మిగతా 8లో..



## మహారాష్ట్రలో ఘోర

# రైలు ప్రమాదం

- పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు వ్యాపించినట్టు వదంతులు
- భయంతో చైన్‌లాగిన ప్రయాణికులు
- బోగి నుంచి దిగి పట్టాలు దాటుతుండగా ఢకొట్టిన కర్నాటక ఎక్స్‌ప్రెస్
- 12 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు.. కొనసాగుతున్న సహాయక చర్యలు


**జల్‌గావ్:** మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులపై నుంచి మరో రైలు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 40మంది గాయ పడ్డారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని పలు ఆస్పత్రులకు అంబులెన్స్‌ల్లో తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించినట్టు వదంతులొచ్చాయి. దీంతో భయంతో ప్రయాణికులు ఆ రైలు చైన్‌లాగి పట్టాలపై దిగారు. ఈ క్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వే స్టేషన్

మిగతా 8లో..

## తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు

# రూ. 56,300 కోట్లు

- నగరంలో 10వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్
- ఏర్పాటు చేసేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ రెడీ
- 800 కోట్లతో జేఎసడబ్ల్యూ యూఏఎస్ యూనిట్
- తెలంగాణ అంటేనే బిజినెస్.. పెట్టుబడులతో రండి
- పారిశ్రామికవేత్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై తెలంగాణ కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా.. ఒకేరోజు రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటిలో ముఖ్యమైనది.. ఇంధన రంగంలో దేశంలోనే పేరొందిన సన్ పెట్రో కెమికల్స్ సంస్థ రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్తు, సౌర విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు చేసుకున్న రూ.45,500 కోట్ల ఒప్పందం. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం సమావేశమయ్యారు. అనంతరం కంపెనీ కొత్త పెట్టుబడులు ప్రకటించింది. సీఎం రేవంత్ సమక్షంలో దావోస్ సదస్సులో రాష్ట్రప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పుతామని కంపెనీ ప్రకటించింది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యం ఉండే సౌర విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని కంపెనీ తెలిపింది. తెలంగాణ ఆవిర్భావం అనంతరం నుంచి ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం విశేషం. కాగా.. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం.. నిరుడు దావోసలో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. ఈ ఒప్పందంతో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు రావడంతోపాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణలో రూ.10 కోట్ల పెట్టుబడితో

మిగతా 8లో..



6లో..

ఆప్ మధ్యతరగతి

## మేనిఫెస్టో..

కేంద్రానికి

ఏడు డిమాండ్లు

# మా దేశానికే సొంతం



### పనామా కాలువను అమెరికా మాకు బహుమతిగా ఇవ్వలేదు

### పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో

**దావోస్:** పనామా కాలువ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువ అమెరికా తమకు బహుతిగా ఇవ్వలేదన్నారు. ఈ కాలువ తమదేనంటూ గత కొన్ని రోజులుగా డోనాల్డ్ ట్రంప్ చెప్తూ వచ్చారు. ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ దీని గురించి ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని పునరుద్ఘాటించారు. దీనిపై ములినో.. అమెరికాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్)లో పాల్గొన్న ములినో కీలక వ్యాఖ్యలు చేశారు. పనామా కాలువపై ట్రంప్ చెప్పిన ప్రతి మాటనూ తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అదంతా అవాస్తవమని తెలిపారు. ఆ కాలువ తమకు అమెరికా నుంచి రాయితీగానో, బహుమతిగానో వచ్చింది కాదన్నారు. అది మాది.. మాకు మాత్రమే సొంతమని ములినో స్పష్టం చేశారు.



7లో..

బోణీ కొట్టిన

## టీమిండియా..

అభిషేక్ శర్మ

అర్ధసెంచరీ

తొలి టి20లో

ఇంగ్లండ్‌పై ఏడువికెట్ల

తేడాతో గెలుపు

## రైతు ఆత్మహత్యలన్నీ

# ప్రభుత్వ హత్యలే

### త్వరలో నల్లగొండలో రైతు ధర్నా చేపడతాం : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్



రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ తప్పుడు నిర్ణయాలతో పాటు, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంవల్లే అన్నదాతలు ప్రాణం తీసుకుంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాలపై అక్రమకేసులు బనాయించడం, అరెస్టులు చేసే తాపత్రయం సీఎం రేవంత్‌రెడ్డిదని ఆరోపించారు. సీఎం ప్రాధాన్యం ఫార్ములా కేసైతే, తమ ప్రాధాన్యత ఫార్మర్‌లని తెలిపారు. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా నల్లగొండలో రైతుధర్నా నిర్వహిస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అధ్యయన కమిటీ ఛైర్మన్ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు కమిటీ ప్రతినిధులతో కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆదిలాబాద్ బ్యాంకులో రైతు ఆత్మహత్య ఘటనే అధ్యయన కమిటీ వేయడానికి కారణమని, రైతు సంక్షేమ కోసమే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్నారు. ఈనెల 24న పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి అధ్యయనం ప్రారంభిస్తామన్నారు.

TIMES OF VARTHA (23-01-2025)MADKAM_times of varha main (13-2).qxd 1/23/2025 5:56 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## హుంస పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

పాఠశాలలో వసతుల కల్పనకు సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావడం అభినంద నీయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ అన్నారు. బుధవారం గ్రామం లోని ఉన్నత పాఠశాలలో దాతలను సన్మానించారు.సాలుర మండలంలోని హుంస గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతుల కల్పన కు పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఎనిమిది,తొమ్మిది తరగతి చదువుతున్న విద్యార్థులకు హెచ్ డిఎఫ్‌సి ఇన్స్యూరెన్స్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ రంజిత్ దుస్తువులను పంపిణి చేశారు.సాటపూర్ గ్రామ సర్పంచ్ వికార్ పాషా సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయంత్ర సమయాలలో ట్యూషన్ కు హాజరయ్యే విద్యార్థులకు గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ అల్పాహారానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ కమిటీ సభ్యులు వీరప్ప ,నారాయణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రుక్మిణి, నాని, శంకర్, హనుమంతు, పాఠశాల బృందం పాల్గొన్నారు.

# అన్ని దానలకెల్లా విద్యా దానం గొప్పది



**డీఈవో సత్యనారాయణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్**

సంస్థాన్ నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పొట్లాలు అందజేస్తున్న డీఈవో సత్యనారాయణ రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి.మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు,గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ అన్నారు.ఈ నేపథ్యంలో డీఈవో సంస్థాన్ నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు రూ. 1.50 లక్షల విలువైన అల్పాహారం, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించిన హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని అభినందించి సన్మానించారు. సంస్థాన్ నారాయణపురం లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా జడ్పి,మోడల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ, అన్నింటికీ మూలం చదువేనని, పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు. ట్రస్ట్ సమకూర్చిన 50 రోజుల అల్పాహారం సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ, గ్రామాలు, విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు గురువులు కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.తాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయంలో చదువు కున్నానని, తాను సంపాదించిన దాంట్లో కొంత అనాథలకు పేదలకు విద్యాభివృద్ధికి అందజేస్తున్నానని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. పేదరికాన్ని రూపుమాపేది, విద్యార్థుల తలరాతను మార్చేది, బాలల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదివేనని వివరించారు. చదువు విలువ తెలుసుకోవాలని, ఎప్పుడూ ఉన్నత స్థానం కోసం పోటీ పడాలని సూచించారు. తాను తన మిత్రులు ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు ద్వారా అనాథలకు నిరుపేదలకు విద్యార్థులకు పాఠశాలకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమాలకు కేటాయిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలని కోరారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సామాజిక కార్యకర్త సుక్కా సుదర్శన్, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి (సంస్థాన్ నారాయణ పురం బాలురు), ఉషారాణి సమస్తాన్ నారాయణ పురం బాలికలు), హనుమంతు (పుట్టపాక),కే ఉదయ (జనగాం),నర్రా నరసింహారెడ్డి (గుజ్జ),మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దీపా జోషి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు అందరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

- మండల తహసీల్దార్ కృష్ణ



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ప్రజా పాలన లో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల రెవెన్యూ అధికారి స్పెషల్ ఆఫీసర్ కృష్ణ హాజరయ్యి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాను అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన అన్నారు.లిస్ట్ చదివి వినిపించారు లిస్ట్ లో పేరు రాణి వారు ఆందోళన చెందొద్దు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది అని మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. అనంతరం అర్హులైన వారు దరఖాస్తు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ విలేజ్ సెక్రెటరీ కిషన్ నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం శంకరయ్య,ఎస్కే బడేసాబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ ఖాలేక్,మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ శంకరయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,కారోబార్ లోడే యాదయ్య, వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# గోపాల్ నగర్‌లో డ్రైనేజీ పైపులైను పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

గోపాల్ నగర్ నుండి ముళ్ల కత్వ వరకు ఏర్పాటు చేసే డ్రైనేజీ పైపులైను గోపాల్ నగర్ కాలనీ దగ్గర వచ్చేసరికి కొంతమంది ఫ్లాట్ యజమానులు మా స్థలము నుండి పైప్ లైన్స్ ఏర్పాటు చేయొద్దని అభ్యంతరం చేస్తున్నారని గోపాల్ నగర్ కాలనీ వాసులు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి తెలిపారు. ఈరోజు గోపాల్ నగర్ కాలనీకి వెళ్లి పరిశీలించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాల్ నగర్ లేఅవుట్ నుండి వెళుతున్న రోడ్డు వాటర్ వర్క్స్ సంబంధించిందని, అంతేకాకుండా జిహెచ్ఎంసి లో 200 ఫీట్లు గా మాస్టర్ ప్లాన్ లో గుర్తించారు. కాబట్టి ఈ పైపులైను ఏర్పాటు కు అంతరాయం కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకుని వచ్చే వర్షాకాలం లోపల పనులు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు. ఇట్టి పనులకు ఎవరైనా అంతరాయం కల్పించినట్లయితే వారు వారి డాక్యుమెంట్లు టౌన్ ప్లానింగ్ వారు, వారి డాక్యుమెంట్లు పరిశీలించి, కూకట్ పల్లి ఎమ్మార్వో, మియాపూర్ ఎమ్మార్వో ని సంప్రదించి తగిన మార్కింగ్ ఇవ్వాలని అధికారులను కోరారు. పైప్ లైన్స్ నిర్మాణం పనులు ఆపినట్లైతే మియాపూర్ పీఎస్ లో కంప్లైంట్ చేయాలనీ ఈ డ్రైనేజీ పైప్ లైన్ల వలన గోపాల్ నగర్ కాలనీ వారికి ఎంతో ఉపయోగ పడుతుంది అని, కావున అసోసియేషన్ వారందరూ కలిసి ఇట్టి పనులు పూర్తయ్యా లాగా అధికారులకి సహకరించాలని గోపాల్ నగర్ వాసులను ఏం .ఎల్.ఎ కోరారు. అలాగే కూకట్ పల్లి ఎంఆర్ఓ మియాపూర్ ఎమ్మార్వో తో కలిసి సర్వే చేసి తగిన విధంగా జిహెచ్ఎంసి



టౌన్ ప్లానింగ్ వారికి అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రములో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు. యం.ఆర్.ఓ స్వామి,హెచ్ ఏం డబ్ల్యూఎస్ఎస్ బి జి.యం ప్రభాకర్, టౌన్ ప్లానింగ్ ఏ సి పి రమేష్, డి.ఈ శంకర్, నాయకులు, కాలనీ వాసులు తదితరులున్నారు.

## ప్రతిపక్షాల అసత్యాలను ప్రజలు నమ్మొద్దు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తుంది
- కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్**

ప్రతిపక్షాల అసత్యాలను నమ్మొద్దు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుబ్బాక నవీన్.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని ప్రజలు వీటిని నమ్మొద్దు అని ఆయన అన్నారు.గ్రామసభలో ప్రభుత్వ పథకాలు చూసుకొని రానివారు మరల ప్రభుత్వ పథకాలు తిరిగి అభ్యర్థించుకోవడం కోసం చేస్తున్నటువంటి కార్యక్రమం ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఈ యొక్క అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి..

- ఇంచార్జి బండి రమేష్



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి. అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పై అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానంపై ఆయన బుధవారం స్థానిక నాయకులతో కలిసి బోయినపల్లి డివిజన్లో పర్యటించారు. సర్వే జరిగిన తీరుపై ఆయన దరఖాస్తు దారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుంది అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ కార్యక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కారు ప్రతినిత్యం మానిటరింగ్ చేస్తుందన్నారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రమేష్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో ,యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,మల్లికార్జున్ యాదవ్, అంజత్, ముస్తఫా, షహేన్షా, అస్లాం, షఫీ, ఆఫ్టర్, శ్రావణి ,పాల్గొన్నారు...

## ప్రజలను ఇబ్బంది పెడుతూ ఆందోళనకు గురిచేస్తూ ప్రభుత్వం చెప్తున్న ప్రజా పాలన ఇదేనా?

- రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధికారులు...
- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వార్డ్ ఆఫీస్ కి వెళ్లి పరిశీలించగా అక్కడ ఏ అధికారి లేకపోవడంతో వారికి ఫోన్ చేసి మాట్లాడగా వారికి దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వాణిజ్య మాధ్యమాల్లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు 21/1/2025 నుండి 24/2/2025 శుక్రవారం వరకు వారి వారి డివిజన్లోని వార్డ్ ఆఫీసులలో స్వీకరించబడునని ప్రకటించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలందరూ తమ తమ దరఖాస్తులు ఇవ్వడానికి వార్డ్ ఆఫీస్ కి చేరుకోగా అక్కడ అధికారులు మాత్రం తమకు దరఖాస్తులు స్వీకరించమని ఎలాంటి సూచనలు అందలేదని ప్రజలను తిప్పి పంపిస్తున్నారు.కాంగ్రెస్ పాలకులకు అధికారులకు సమన్వయ లోపమా లేకపోతే ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారా. పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి ఆచరణకు ఎటువంటి సంబంధం లేకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రజా పాలన ఇదేనా.ఇప్పటికే ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు కూడా కేవలం 40 శాతం మాత్రమే ఎంట్రీలు అవడంతో ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉండగా ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విషయంలో స్పష్టతలేని ప్రకటనలు చేయడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు అని అన్నారు...

## శ్రీరామ లక్ష్మణ ఆలయంలో ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త- బోధన్**

అయోధ్య రామ మందిరంలో బలరామ విగ్రహ ప్రతిష్టాపన జరిగి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బోధన్ పట్టణంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.గంజి ప్రాంతంలోని శ్రీరామ లక్ష్మణ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రామ నామ స్మరణతో ఆలయం మారు మోగింది.ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరామ నామ జపం ,భజనలు, కీర్తనలు చేశారు.అనంతరం ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు భక్తుల కొరకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిరణ్, శంకర్, సంజీవ్,రాజు, రమేశ్, సాయిలు,శీను, నాగ కృష్ణ, బాలు, శ్రీను, రామకృష్ణ, నాని, దుబాయ్ శీను, మారుతి, విజయ్,తిలక్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల సూపరిండెంట్‌కు సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) సూపరింటెండెంట్ సతీష్ చంద్ర కు అధ్యాపకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తన 25 సంవత్సరాల సర్వీస్ ను విజయవంతంగా పూర్తి చేసుకొని, వృత్తి లో భాగంగా కళాశాల కు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ వనజ తో పాటు కళాశాల అధ్యాపకులు తదిరులు పాల్గొన్నారు .

TIMES OF VARTHA (23-01-2025)MADKAM_times of varha main (13-2).qxd 1/23/2025 5:56 AM Page 3



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-01-2025


# అర్హులందరికీ లబ్ది చేకూర్చేందుకే ప్రజా పాలన గ్రామ సభలు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- సద్వినియోగం చేసుకోవాలని హితవు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించ బడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబి తాలో పేర్లు లేని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు.ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్ గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు.సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుంచి కాల్ చేస్తే,అలాంటి వారిని నమ్మకూడదని,సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు,ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు.గ్రామ సభలలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మోర్తాడ్ ఎంపీడీఓ బ్రహ్మానందం, తహశీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం(30వ సారి) చేసిన కాచాపూర్ యువకుడు శ్రావణ్..

- రక్తదానంలో ఆదర్శం కాచాపూర్ గ్రామ యువకులు
- జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులుజి
- బోనగిరి శివ కుమార్ ముదాం శ్రీధర్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త –బిక్కనూర్



కామారెడ్డి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రి లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న సాత్విక అనే మహిళకు అత్య వసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వా హకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా,భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కైరంకొండ శ్రావణ్ సహకారంతో వారికి ఓ పాజిటివ్ రక్తం సకాలంలో అందచేయడం జరిగింది. ఎప్పుడంటే అప్పుడు వచ్చి రక్తం ఇస్తూ సాటి మనిషి ప్రాణాలను కాపాడటంలో కాచాపూర్ యువకులు ముందుంటూ కామారెడ్డి జిల్లా ల్లోనే రక్తదానంలో కాచాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపారు.ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగిందిఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి 30 వ సారి రక్తదానం చేసిన కైరం కొండ శ్రావణ్ నీ జిల్లా రక్తధాతల సేవా సమితినిర్వాహకులు బోనగిరి శివ కుమార్, ముదాం శ్రీధర్ పటేల్, లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబ సభ్యులు ,బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం

- నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి
- అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ ద్వారా బూత్ స్థాయి కార్యకర్తలకు రూ.13.65 లక్షల చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ







భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు రూ.13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 అవగహన ర్యాలీ..

- రహదారి భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం..
- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగహన ర్యాలీ లో కొండాపూర్ ఆర్టిఎ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఏంఈఓ వెంకటయ్య, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రహదారి భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత పై అవగహన కలిగి ఉండాలని ,రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు చదువుకునే వయసులో రోడ్డు భద్రత అవగహన అంశాలు బోధిస్తే భవిష్యత్తులో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిమాయలు పాటిస్తారు అని, ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద మీ కుటుంబం ఎదురు చూస్తుంది అనే విషయం గుర్తించు కోవలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మద్యం తాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం చేయవద్దు అని, మిమ్మల్ని చైతన్యం చేయడానికే ఈ రోడ్డు భద్రత మాసోత్సవం అవగహన ర్యాలీ నిర్వహించడం జరిగినది అని, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని,ట్రాఫిక్ నియమాలను పాటించి నిర్దేశించిన వేగం మించకుండా వాహనాలను నడపాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి అనగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుంది అని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహన దారులు మాత్రమే వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్ పెట్టుకోవాలని , కార్లు నడిపే వారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవలన్నారు. ఇలాంటి అవగహన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియచేయడం మన బాధ్యత అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, నర్సింహా సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు..

## మహిళల పైన జరుగుతున్న అణచివేతలను పౌర సమాజం తిప్పి కొట్టాలి

ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షురాలు ఆకుల అరుణ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

దేశంలో మహిళలపై జరుగుతున్న అణిచివేతలను పౌర సమాజం తిప్పికొట్టాలని పి ఓ డబ్లు అధ్యక్షురాలు ఆకుల అరుణ పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో రెండు రాష్ట్ర కమిటీల ఐక్యత సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ.. మహిళల పైన రోజురోజుకు హత్యలు, అత్యాచారాలు, అణిచివేతలు, వరకట్న దాడులు పెరిగిపోతున్నాయని లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా పి ఓ డబ్ల్యు పోరాడుతుందని పేర్కొన్నారు. అణిచివేతలకు ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడమని అణిచివేతలు నిర్బంధాలు మా సంఘానికి కొత్త కాదని, ఎమర్జెన్సీ కాలంలోనే ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడామని, విద్య ఉద్యోగ, ఆరోగ్య, ఉపాధి రంగాల కోసం పోరాడాలని మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నామని ఆమె అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కానీ మహిళలకు సమాజంలో మంచి గుర్తింపు ప్రభుత్వాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. రోజు రోజుకి మహిళల పైన లైంగిక దాడులు గృహ హింస, హత్యలు, మానభంగాలు, అణిచివేతలు, వరకట్నహత్యలు పెరిగిపోతున్నాయని, ఇంకా సరైన శిక్షలు దోషులకు పడటం లేదు అన్నారు.మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నెల 24న మంచిర్యాల పట్టణంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రెండు రాష్ట్ర కమిటీల ఐక్యత సభలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు లక్ష్మి, సంజన, రేఖ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరింది . ఈ సందర్భంగా వర్ని చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయం ముందు చేపట్టిన ఈ నిరాహార దీక్షలో భాగంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2016లో ఉద్యమం చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తమను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి 2017 సంవత్సరంలో విలీనం చేస్తూ ఆర్డర్ ఇచ్చారన్నారు. ఈ విషయంపై 2018 సంవత్సరంలో కోర్టును ఆశ్రయించగా కాంట్రాక్ట్ కార్మికులను ఇండస్ట్రియల్ డిస్టిబూట్ ఆక్ట్ ప్రకారం పర్మినెంట్ చేసుకునే వెసులుబాటు విద్యుత్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వానికి కల్పిస్తూ తీర్పు వెల్లడించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల లెక్కలలో అసెంబ్లీలో సైతం విద్యుత్ సంస్థలో 23667 మందిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్టు వివరించారు. అయితే విద్యుత్ సంస్థ యాజమాన్యం పూర్తిస్థాయిలో పర్మినెంట్ చేయకుండా మొదటి ఆర్డర్ రద్దు చేసి కొత్తగా ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ తెరపైకి తెచ్చి తమను పర్మనెంట్ చేయకుండా నేరుగా వేతనాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా తమను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. తెలంగాణ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ సుజాయత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు గంగాధర్, రవి కిరణ్, అశోక్, యెన్నం థామస్, నరేష్, మురళి పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రజా పాలనలో లబ్ధి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి..




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్దిచేకూర్చడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు.బుధవారం బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నెం. 8,9,10,11 లలో జరిగిన వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను వార్డు, గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో పేర్లు లేనటువంటి వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు వార్డు, గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో సమర్పించవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం దరఖాస్తు సమర్పించనీ వారు ఆ తదుపరి మున్సిపల్ కార్యాలయంలో గానీ, ఎంపీడీఓ కార్యాలయంలో గాని సమర్పించవచ్చు అని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. వార్డు, గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో అనర్హులు ఉంటే తెలియజేయాలని, అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు.అనంతరం నసురుల్లాబాద్, బిర్కూర్ మండలం తిమ్మాపూర్ లలో జరిగిన గ్రామ సభలలో సబ్ కలెక్టర్ పాల్గొని, గ్రామ సభల్లో నిర్వహిస్తున్న వాటిని పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు, పట్టణ వాసులు తెలిపిన అభ్యంతరాలను అధికారులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ,పాల్గొన్నారు.

## తరుణం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తు, నిష్పక్షపాతంగా ముందుకు వెళ్తున్న తరుణం పేపర్ ఎల్లవేళలా ప్రజల పక్షాన ముందుకు వెళ్లాలని, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తరుణం, పత్రిక ప్రతినిధి కృష్ణ ప్రచురించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను,బండి రమేష్ చేతుల మీదుగా,బాలనగర్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి,తూము వేణు,గొట్టిముక్కల వెంక టేశ్వరరావు విట్టల్ రెడ్డి,లక్ష్మయ్య ,హరిప్రసాద్ ,నయీమ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు..

## కాచాపూర్ పాఠశాలలో క్రీడా పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం రామచందర్రావు తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన. ఈనెల 26వ బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-01-2025
4

## నిర్దేశిత ప్రణాళికకు అనుగుణంగా

# గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




నిర్దేశిత ప్రణాళికకు అనుగుణంగా ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఈ నెల 24 వరకు కొనసాగనున్న గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్కలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. గ్రామ సభల మొదటి రోజైన మంగవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా 4938 గ్రామాలు, మున్సిపల్ వార్డులలో జరిగిన గ్రామ సభలలో ప్రజలు ప్రస్తావించిన అంశాల గురించి కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షెడ్యూల్ ప్రకారంగా ప్రజాపాలన సభలు సజావుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారి నుండి గ్రామ సభలలో అర్జీలు స్వీకరించాలని సూచించారు. గ్రామ సభల అనంతరం ప్రజాపాలన సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి అర్హత కలిగిన చిట్టచివరి కుటుంబానికి సైతం లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేదన్నారు. రాష్ట్రంలో ఎంతమంది అర్హులు ఉంటే, అంత మందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

### టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు సూచనలు

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. మొదటి రోజున జిల్లాలో 201 గ్రామాలు, వార్డులలో జరిగాయని, ఇదే తరహాలో అన్ని గ్రామాలు, వార్డులలో ప్రణాళికాబద్ధంగా సభలు నిర్వహించాలని సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారి నుండి గ్రామ సభలలో అర్జీలు స్వీకరించాలని, వాటిని తప్పనిసరిగా పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేయాలన్నారు. లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, ఎవరికైనా అభ్యంతరాలుంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వివరించాలని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సభలలో ఆయా పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే సమయంలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్లు, మొబైల్ నెంబర్, చిరునామా వివరాలు తప్పనిసరి ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల డేటా ఎంట్రీ సమయంలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళ కోసం వచ్చిన దరఖాస్తులను, ప్రత్యేకించి అద్దె ఇంట్లో ఉన్నామని దరఖాస్తులు చేసుకున్న వారి అర్జీలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. గ్రామసభలు నిర్వహించే తప్పనిసరిగా తగిన నీడ తాగునీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వం వహించాల్సిన ఎమ్మెల్యే

# అల్లర్లు చేయించాలనుకోవడం పిరికితనానికి నిదర్శనం



### ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం నాయకత్వం వహించాల్సిన ఎమ్మెల్యే పారిపోయి గ్రామసభల్లో కార్యకర్తలతో అల్లర్లు చేయించాలనుకోవడం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం అని రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న సందర్భంలో బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తన కార్యకర్తలతో గ్రామసభల్లో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇవ్వాలనే ఆలోచనతో అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. కావున గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ గ్రామసభల్లో పాల్గొని నిజమైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రజల తరఫున అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో చేర్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉంది. తద్వారా ప్రజలకు మనము సేవ చేసిన వారం అవుతామని మానాల మోహన్ రెడ్డి అన్నారు.

బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి ప్రజల మధ్యకు రాకుండా నాయకత్వం వహించకుండా పక్కన దాక్కొని కార్యకర్తలను ముందుకు పంపి గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ చేసిన పాపాలు బయటపడకుండా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభల్లో అల్లర్లు చేయించే ప్రయత్నం చూస్తుంటే ప్రశాంత్ రెడ్డి పిరికితనం బయటపడుతుందని, కాంగ్రెస్ పార్టీ కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామసభల్లోకి రావాలని చూస్తున్నామని, అందరం కలిసి అర్హులైన పేదవారికి పథకాలు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అంతేకానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన వారికే సీఎంఆర్ అఫ్ గాని కల్యాణ లక్ష్మి చెక్కులు గాని అందించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదు అని, గతంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పైసలు తీసుకొని ప్రశాంత్ రెడ్డి వద్దకు తీసుకువచ్చిన వారికే సీఎంఆర్ఆఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు వచ్చేవి అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర కాలంలో అలాంటి అవినీతి జరగలేదు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో 10 సంవత్సరాలలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆపిన పథకాలు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో చేసిన పథకాల అమలు ఏంతో ప్రజలకు వివరిస్తామని, ఇవన్నీ తెలుసుకోవడానికి టీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామసభల్లోకి రావాలని మేమే వారిని ఆహ్వానిస్తున్నామని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన ఉంటే గ్రామసభల్లోకి రావాలని వచ్చి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, అంతేకానీ నాయకత్వం వహించాల్సిన ప్రశాంత్ రెడ్డి పక్కకు పారిపోయి కార్యకర్తలను ముందుకు నెట్టడం మంచిది కాదని, తమ మన వ్యక్తులు అనే భేదాలు లేకుండా నిజమైన పేదవారికి పథకాలు అందాలని ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికీ ప్రశాంత్ రెడ్డి పట్టించుకోకుండా గ్రామ సభల్లో అల్లర్లు చేయించాలని కార్యకర్తలను రెచ్చగొట్టడం ప్రశాంత్ రెడ్డికి మంచిది కాదని మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు.

# నాకు ఇందిరమ్మ ఇల్లు వద్దని తిరస్కరించాను

- అయినప్పటికీ జాబితాలో తన పేరు రావడంలో లోపం ఎవరిది..?
- మాజీ కార్పొరేటర్, మాజీ నుడా చైర్మన్ సతీమణి విశాలిని రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తనకు ఇందిరమ్మ గృహాలు వద్దని తిరస్కరించానని, అయినప్పటికీ మంజూరు జాబితాలో తన పేరు రావడంలో ఎవరిది లోపం అని మాజీ కార్పొరేటర్, మాజీ నుడా చైర్మన్ సతీమణి విశాలిని రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో తెలంగాణ ఉద్యమ కారులు ఎవరైతే ఉన్నారో వారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు వారికి పెన్షన్ కూడా ఇస్తానని చెప్పడంతో చామకూర విశాలిని రెడ్డి అనే నేను తెలంగాణ ఉద్యమకాలంలో నాపై పోలీసు కేసులు కూడా అయినందున ఒక తెలంగాణ ఉద్యమ కారిణిగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నానని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరిగే సమయంలో సర్వే సిబ్బంది తమ ఇంటికి వచ్చినపుడు ఇందిరమ్మ ఇళ్లు నాకు వద్దని తిప్పి పంపించినట్లు ఆమె వివరించారు. కానీ ఇంతలోనే తన పేరిట ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనట్టు చెబుతున్న విషయం తనకు తెలియదన్నారు. తనకు ఇందిరమ్మ గృహాలు వద్దు అని తిరస్కరిస్తూ అధికారులకు చెప్పినప్పటికీ ఆ జాబితాలో తన పేరు రావడంలో ఇది ఎవరి లోపం..? అని ఆమె ప్రశ్నించారు.

## నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డా.జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని తడుకోల్ బిడి వర్కర్స్ కాలనీ జర్నలిస్ట్ కాలనీలలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బుధవారం పరిశీలించారు. శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు డ్రైనేజీ పనులతో పాటు జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటు చేయనున్న చిల్డ్రన్స్ పార్క్ పనులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచార శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం నూతన డ్రైనేజీల నిర్మా ణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీ పనులను నాణ్యత తో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం సమర్పించిన మాల సంఘం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

26 జనవరి గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు కార్యాలయాలు , వివిధ సంఘాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కచ్చితంగా ఉంచేవిధంగా చూడాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయికి బుధవారం తెలంగాణ మాల సంఘం ప్రతినిధులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సానుకూలంగా స్పందించి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా ఉండేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బంగారుసాయిలు,మాల సంఘం తెలంగాణవ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, కల్లూరి రాజారాం, ప్రవీణ్ కుమార్, కేశపల్లి రవి, డాక్టర్ సాయి కుమార్, గౌడి సాయిలు,తదితరులు,పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు..

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేమల్లికార్జున్...




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని%ఇ% నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీలో ప్రజాపాలన గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ ఈ పథకాలు నిరంతర ప్రక్రియలు కొనసాగుతాయి ఇది నిరంతర ప్రక్రియ. కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ గారు , మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, ఎంపీడీవో గంగాధర్, తాసిల్దార్ బిక్షపతి, ఐకెపి ఎపిఎం రాంనారాయణ గౌడ్ వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్ పైన పడిన చెట్టును తొలగించిన ట్రాఫిక్ పోలీస్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

రోడ్డుపై పడిపోయిన చెట్టును ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తొలగించారు. నిజామాబాద్ నగరంలోని గ్లామర్ సర్కిల్ వద్ద ఒక చెట్టు అకస్మాత్తుగా రోడ్ పైన పడిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగించింది. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కట్టర్ సహాయంతో చెట్టును కట్ చేయించి ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా తొలగించారు. ఈ సందర్భముగా ట్రాఫిక్ పోలీసులను ప్రజలు అభినందించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-01-2025


# మా నాన్న హీరో పుస్తకావిష్కరణ..

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు హుస్సేన్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మోమినాన్ లో పనిచేయుచున్న తెలుగు ఉపాధ్యాయుడు బాలసాహితీవేత్త సయ్యద్ షఫీ సంపాదకత్వంలో విద్యార్థులు రాసిన ముఖాముఖి ప్రక్రియలో మా నాన్నకు హీరో పుస్తకావిష్కరణ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు హుస్సేన్ విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనను సమాజానికి తెలియజేయటానికి నేడు ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తున్నారు అందులో షఫీ వివిధ ప్రక్రియల్లో ఆవిష్కరించటం ఒక ప్రత్యేకత. ముఖాముఖి ప్రక్రియ తీసుకొని దాని ద్వారా విద్యార్థులను తండ్రి గురించి సంపూర్ణ అవగాహన తెలుసుకునేందుకు తండ్రితో ఉన్న అనుబంధాన్ని తెలియజేసే అవకాశం ఏర్పడి పిల్లలు సూటిగా రాశారని ఈ పుస్తకం చదివిన తర్వాత అర్థమైంది అన్నారు.సంపాదకులు షఫీ మాట్లాడుతూ"ఈ ప్రక్రియ 9వ తరగతి లోని నేనెరిగిన బూర్గుల పాఠం ఆధారంగా విద్యార్థులతో ఈ పుస్తకాన్ని రాయించడం జరిగింది. విద్యార్థులు కార్యాశాలలు లో నేర్చుకున్న ఆ జ్ఞానాన్ని నాన్నతో నా అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ 16 అంది విద్యార్థులు రాసిన ఈ ముఖాముఖి పెద్దలని పిల్లల్ని ఆలోచింపజేస్తుందని భావిస్తున్నాను. ఖమ్మంలో బాలసహిత్య ని ప్రోత్సహిస్తున్న విద్యాశాఖ అధికారి ఈ. సోమశేఖర శర్మ కి, డిసిసిబి సెక్రటరీ నారాయణ రావు గారికి, యలమద్ది వెంకటేశ్వరరావు వై వి కి, పుస్తక ప్రచురణకు ఆర్థిక సహకార అందించిన మిత్రులకు కృతజ్ఞతలు. అన్నారు డిసిసిబి సెక్రటరీ నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులతో రచన చేయించాలంటే ఉపాధ్యాయులకు ఆసక్తి ఉండాలి విద్యార్థుల్లో ఉన్న ఆ సృజనాత్మక గుర్తించగలగాలి దానికి సానబెట్టాలి పుస్తక రూపం తీసుకురావాలి అంటే ఒక ప్రత్యేకమైన వ్యక్తులకు మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి ప్రత్యేక వ్యక్తుల్లో ఒకరు సయ్యద్ షఫీ మీ పాఠశాలలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. అందుకు విద్యార్థులు కూడా వారి యొక్క ఆలోచన శక్తిని అక్షరఇవ్వగలుగుతున్నారు. అభినందనీయులు అన్నారు. బాల సాహిత్య ప్రోత్సాహకులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ"బడిలో చదువుకున్న వయసులోనే విద్యార్థులు రచయితలుగా ఎదగటం అనేది హర్షించదగ్గ విషయం. ఇలా రచన చేసిన విద్యార్థులు తప్పకుండా ఉత్తమ విద్యార్థుల అవతారంటంలో సందేహం లేదు. ఆర్థికంగా ఎదగటానికి ఎన్నో దారులు ఉంటాయి కానీ మానసిక పరిపక్వత సాధించడానికి తప్పనిసరిగా రచనలు చదవాల్సిన అవసరం ఉంది రాయాల్సిన అవసరం ఉంది. అలా రచనలు చేస్తున్న విద్యార్థులు అభినందనీయులు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకీకరణ అధ్యక్షతన జరిగింది. పాఠశాల సిబ్బంది స్వరూప రాణి, రాధా శ్రీలత, కుద్దుస్,జానీ మియా, సురేష్ నరేందర్, ప్రవీణ్ కుమార్, కృప రక్షణ, కవులు రాచమల్ల ఉపేందర్ , దాసరోజు శ్రీనివాస్ , వేదన, విద్యార్థుల తల్లిదండ్రులు బాలసాహితీవేత్తలు, హాజరయ్యారు. రచన చేసిన విద్యార్థులు తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు.

# బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వాణ జరగాలి

## సత్య వొకేషనల్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీలో

## డి ఐ ఈ ఓ రవికుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలోని సత్య వొకేషనల్ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్ల కుండా విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశం పై శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకము తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సరి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని పరికరాలను, కంప్యూటర్ల ను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు పై దృష్టి సారించాలన్నారు.రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. కళాశాల ఆవరణతో పాటు, తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పన పై పర్యవేక్షణ తనిఖీ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో రసాభాస..

- ఇంటింటి సర్వే చేసిన కార్యదర్శులు అనర్హులను ఎలా ఎంపిక చేశారు
- అర్హత జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను నిలదీత

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండల పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలో బుధవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలు రసాభాసగా జరిగాయి. వెంకటాయతండ, తుంగారం, రేపల్లెవాడ, బెండలపాడు, పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీలో అర్హత పొందిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపిస్తుండగా మహిళలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున, గొడవకు దిగారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని కావాలనే తమ పేర్లు తొలగించారని తమకు సమాధానం చెప్పాలని తుంగారం గ్రామసభలో మహిళలు గొడవకు దిగారు. తుంగారం గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని తెలుసుకున్న జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, తమ సిబ్బందితో వచ్చి మహిళలను నచ్చ చెప్పారు. పంచాయతీల ప్రత్యేక అధికారి జి వినయ్ మాట్లాడుతూ... మీరు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని వాటిని తీసుకొని పై అధికారులకు పంపిస్తామన్నారు. బెండాలపాడు పంచాయితీలో చాలామంది పేర్లు రాలేదని ఎందుకు తమ పేర్లు రాలేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితాలో కొందరు పూరి గుడిసెలో ఉంటున్న వారి పేరు కూడా రాలేదని. ఎందుకిలా చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ప్రత్యేక అధికారి బయ్యారం అశోక్ మాట్లాడుతూ.. మళ్లీ దరఖాస్తు ఇస్తే స్వీకరించి లబ్ధిదారులందరికీ వచ్చేలా చూస్తామన్నారు. వెంకటయతండా, రేపల్లెవాడ, గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గొడవలుకు జరిగాయి. ప్రత్యేక అధికారులు శ్రీనివాస్, బి సంధ్యారాణి, ఎండి ఖాన్, మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని మళ్లీ కూడా దరఖాస్తు చేసుకుంటే అర్హత కలిగిన వారందరికీ కూడా పథకాలు వర్తిస్తాయన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుండెపోటుతో మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ హీరమల్ల లక్ష్మినారాయణ, మాక్లూర్ కేంద్రములో గల తన స్వంత ఇంటిలో, బుధవారం ఉదయం 5 గంటలకు గుండెపోటుతో మరణించారు. ప్రతి రోజు లాగే ఉదయం లేచి ఇంటిగేటు తీయిచుండగా చాతిలో నొప్పి వచ్చిందని కూటింబికులకు తెలిపి కొద్దిగా పడుకుంటానని తెలిపారని వెంటనే చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికి మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారని కుటింబికులు తెలిపారు. ఆయన వార్త, మనతెలంగాణా,వెలుగు దినపత్రికలో జర్నలిస్టుగా, అలాగే ఎల్ ఐ సి లో డియం క్లబ్ మెంబరగా పని చేశారు. ఆయన మాక్లూర్ రామాలయ మొదటి అధ్యక్షులగా, రామాలయ నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మృతునికి ఇద్దగారు కూతుళ్లు, ఒక కొడుకు, భార్య ఉన్నారు. మృతుని అంత్యక్రియలు బుధవారం మాక్లూర్ లో జరిగాయి ఆయన మృతి చెందడముతో విశాదఛాయలు అలుముకున్నాయి.ఆయన అంతిమయాత్రలో మండల జర్నలిస్టులు, నిజామాబాద్ జర్నలిస్టులు ఎల్ ఐ సి ఆఫీస్ సబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండలంలోని బోర్గం నుండి తాడ్ బిలోలి గ్రామం వెళుతున్న అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు రెంజల్ ఎస్సై సాయన్న తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై చర్యల కొరకు తహసీల్దార్ సమాచారం అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# బాలరాముని ప్రతిష్ట వార్షికోత్సవం సందర్బంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ జరిగి బుధవారం నాటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఎడపల్లి మండలంలోని జన్కంపేట గ్రామంలోని హనుమాన్ ఆలయాల్లో అరెస్సెస్ శాఖ, చిన్నారులు యువకులు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు.ఈమేరకు బుధవారం సాయంత్రం ఆయా ఆలయాల్లో చిన్నారులు ధర్మజాగరణ కార్యకర్తలు,రామభక్తుల ద్వారా 108 సార్లు శ్రీరామ నామ జపం,పూజ కార్యక్రమంతోపాటు భారతమాత పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.

# అర్హుల పేర్లు ఎందుకు లేవు..

## రెండోరోజు గ్రామసభల్లో గ్రామస్తుల నిలదీతలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ సభల్లో అక్కడక్కడా గొడవలు మినహా రెండోరోజు కొనసాగాయి.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ కోసం చేపట్టిన సర్వేతో అర్హుల గుర్తింపులో అక్కడక్కడ ప్రజల నుండి నిరసనలు వెళ్ళువెత్తాయి.ఎడపల్లి మండలంలో బుధవారం దుబ్బాతండా, వడ్డేపల్లి, బ్రాహ్మణపల్లి, ఠాణాకలాన్, జాన్కంపేట్,బాపూనగర్, గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి.పలుచోట్ల గ్రామ సభల్లో ప్రజలు అధికారులను ప్రశ్నించే ఘటనలు చోటుచేసుకున్నాయి.జాబితాలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల పేర్లు ఎందుకు లేవని అధికారులను ప్రజలు నిలదీశారు.ప్రజపాలనలో సైతం ఉచిత విద్యుత్, సబ్సిడీ సిలెండర్ కోసం దరఖాస్తు చేసుకొంటే ఆ పథకం తమకు అందడం లేదని ఇప్పటికి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని ఇప్పుడూ ఇదే పరిస్థితి నెలకొంటుందని ధ్వజమెత్తారు.రేషన్ కార్డులు లేకపోవడంతో తమకు సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోయారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.సోమవారం మ్నొదలైన ఆసభలు నేటితో ముగియనున్నాయి.

# ప్రతీ పేదోడికి సంక్షేమ పథకాలు అందాలి

## మాజీ ఎంపీపీ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6గ్యారెంటీలతో పాటు ఆత్మీయభరోసా, రేషన్ కార్డు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందడంలేదని కేవలం కాంగ్రెస్‌కి చెందిన లబ్ధిదారులకే పథకాలు అందేలా జాబితాలు తయారు చేసారని,అధికారులు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఇమ్రాన్ ఖాన్ డిమాండ్ చేశారు. ఎడపల్లి మండల బిఆరెస్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ శంకర్ ను కలిసి వినతిపత్రంను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలవాలనే తపనతో ప్రజలను మభ్యపెట్టేందుకు ఈపథకాలను ఎరవేసి గ్రామ సభలంటూ ముందుకు వచ్చిందన్నారు.ఈ పథకాలకు నిజమైన లబ్ధిదారుల ఎంపికలో మోసం జరిగిందని అన్నారు.ఆరు గ్యారెంటీల్లో తులం బంగారం,మహిళలకు రూ. 2500 ఎక్కడా అని ప్రశ్నించారు.ఇకనైనా అధికారులు స్వచ్ఛందంగా క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికే ఫలాలు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గైని పోచయ్య,బాబా,ముత్తెన్న,దొడ్డి శ్రీనివాస్, సలీమ్,సురేష్, ఇస్తారీ, లింగం,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఖేలో ఇండియా అస్మిత ఫుట్బాల్ టోర్నమెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



కేంద్రం క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా అస్మిత టోర్నీలో భాగంగా జిల్లా డాక్టర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో అండర్ 15 బాలికల ఖేలో ఇండియా అస్మిత టోర్నమెంట్ ఈనెల 23 నుంచి స్థానిక ఉమెన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్బాల్ సంఘం కార్యదర్శి జావిద్, కోచ్ నాగరాజు తెలిపారు. ఈ టోర్నీలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ రంగారెడ్డి, హైదరాబాద్ ఉమెన్స్ ఫుట్బాల్ క్లబ్ ఖమ్మం, ట్విన్ సిటీస్ ఫుట్బాల్ కబ్ హైదరాబాద్, పీకేఆర్ లెవెన్ మంచిర్యాల్, డీకే ఆర్ ఎఫ్ సి నిజామాబాద్, గజ్వేల్ ఎఫ్ సి, మెదక్ జట్లు పాల్గొంటున్నాయన్నారు. వీరికి లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటిస్తారని తెలిపారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, నూడ చైర్మన్ కేశవ వేణు, రాష్ట్ర మహిళా ఫుట్బాల్ కార్యదర్శి ఫాల్గుణ, రాష్ట్ర బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, నర్సయ్య కార్పొరేటర్లు, ఇతర క్రీడా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-01-2025


# ఆప్ మధ్యతరగతి మేనిఫెస్టో..



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది రోజులే ఉండటంతో ఆమ్ ఆద్మీ పార్టీ 'మధ్యతరగతి' వర్గాలపై దృష్టిసారించింది. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అరవింద్ కేజ్రీవాల్ బుధవారంనాడు విడుదల చేశారు. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య చికిత్స కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. మధ్యతరగతి వారిపై భారం పడకుండా విద్యుత్, నీటి సరఫరాను ఆప్ ప్రభుత్వం పెంచిందని, వాటి రేట్లు తగ్గించిందని, తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న పథకాలను విస్తృతపరచడంతో పాటు మధ్యతరగతి ప్రజానీకంపై మరింత దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. గత 75 ఏళ్లలో ఒక పార్టీ తరువాత మరొకటి అధికారంలోకి వచ్చినప్పటికీ మధ్యతరగతి వారు అణిచివేతకు గురవుతున్నారని, మధ్యతరగతి ప్రజానీకానికి వారు చేసిందేమీ లేదని, పన్నులు కట్టే సాధనంగా, ఏటీఎంగా వారిని ఉపయోగించుకున్నారని కేజ్రీవాల్ అన్నారు.

### కేంద్రానికి ఏడు డిమాండ్లు

మీడియా సమావేశంలో ఏడు డిమాండ్లను కేంద్ర ముందు కేజ్రీవాల్ ఉంచారు. ఎడ్యుకేషన్ బడ్జెట్‌ను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని, పీవీటీ స్కూళ్లను కూడా ఇందులో చేర్చాలని అన్నారు. ఉన్నత విద్యకు కేంద్రం సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. హెల్త్ బడ్జెట్ 10 శాతానికి తగ్గించాలని, ఆరోగ్య బీమా నుంచి పన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. నిత్యవాసరాలపై జీఎస్టీ తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు రోబస్ట్ రిటైర్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా ఉచిత హెల్త్ కేర్ అమలు చేయాలని అన్నారు. రైల్వే ప్రయాణాల్లో సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## యువతరం చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి
- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినిని సన్మానించిన గ్రామస్థులు



**వర్ధన్నపేట,22జనవరి, టైమ్స్‌ఆఫ్ వార్త:**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఇటీవల జరిగిన పలు క్రీడా పోటీల్లో రాణించిన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన జోగుల దీపికను జనజాగృతి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దీపిక జఫర్ ఘడ్ లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతోంది. ఇటీవల ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచింది. కేసముద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని జట్టుగా రెండోస్థానంలో నిలిచింది. క్రీడాకారిణి దీపికతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న దీపిక తల్లిదండ్రులు జోగుల శారద-భాస్కర్ దంపతులను గ్రామస్థులు సత్కరించారు. భవిష్యత్తులో క్రీడల్లో రాణించేందుకు అన్నివిధాలుగా సహకరిస్తామని, క్రీడలలో చురుగ్గా పాల్గొని గ్రామం పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాలని గ్రామస్థులు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయపురం కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి యాకయ్య, గోపి, దూడయ్య, యాదగిరి, జోగుల ఎల్లస్వామి, రాజ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్, బొలెరో పట్టివేత..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం మంజీరా నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్, బొలెరోను పోతంగల్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. జలపల్లి, హంగర్‌గా నుంచి రాత్రి సమయంలో తరలిస్తుండగా పట్టుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సందీప్ హెచ్చరించారు.

## 24 సరస్వతి దీక్ష స్వాముల 35 సామూహిక మహా మండల పూజ కరపత్రాలు ఆవిష్కరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ప్రాంగణంలో బుధవారం 24న నిర్వహించే సరస్వతి దీక్ష స్వాముల 35 సామూహిక మహా మండలం పూజ మహోత్సవ వేడుకల కరపత్రాలను ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి కరకములచే విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా మండల పూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు శారద ఉపాసకులు శ్రీశ్రీశ్రీ మంగళగిరి నరసింహ మూర్తి చేర్యాల గురుస్వామి విచ్చేసి మార్గదర్శకం చేస్తారని వారు తెలిపారు. బాన్సువాడ పట్టణంలోని అమ్మవారి భక్తులు, మహిళలు, హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో హాజరై 24వ తేదీ శుక్రవారం ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించే ఆధ్యాత్మిక చింతనలో అందరూ భాగస్వాములై సరస్వతి మాత కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సరస్వతి మాలా ధరించిన గురు స్వాములు డాక్టర్ కోత్వాల్ తుకారాం, చిన్న శ్రీనివాస్ గౌడ్, మందుల బసంత్, తోపాటు అమ్మవారి భక్తులు, సరస్వతి దీక్ష మాల ధరించిన స్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

## డయల్ వంద దుర్వినియోగం నలుగురి బైండోవర్

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్ మండలంలో డయల్ వంద నంబర్ (అత్య వరం సేవలు) వాహనాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను నలుగురిని అరెస్ట్ చేసి బుధవారం చేపూరి భాను, గ్రామం బిక్కునూరు, బోయిని కనకరాజు గ్రామం రామేశ్వర్ పల్లి, బండి నరేష్ గ్రామం బిక్క నూర్, వర్ధనం నర్సింలుగ్రామం కొండాపూర్, చేగుంట మండల్ వీరినితహసీల్దార్ వద్ద బైండొవర్ చేసినట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా అత్యవసర సేవలకు ఉపయోగించే వాహనాన్ని( 100 )ను దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## టిపిటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం**





పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టిపిటిఎఫ్ మం డల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు మండల టిపిటిఎఫ్ అధ్యక్షునిగా కృష్ణమూర్తి , ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్, నాగభూషణం, మౌనిక కార్య దర్శులుగా బలరాం, భూలక్ష్మి, విట్టల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు . అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు టి పి టిఎఫ్‌ను ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అలాగే పెండింగ్ డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్పందన విద్యార్థుల ప్రభంజనం

### 10కి 10 జిపిఏ సాధించిన ఐదుగురు విద్యార్థులు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు ఐదుగురు విద్యార్థులు 10కి 10 జిపిఏ సాధించారని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్‌లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ ఉప్పల శిరీష, బీఎస్సీ(బీజెడ్ సీఎస్) స్టూడెంట్ పచ్చిపాల రాజేశ్వరి,బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ మద్దెల ప్రసన్నలు 10కి 10 జిపిఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 5వ సెమిస్టర్ లో.బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ పెద్దకోట్ల ప్రీతి, బీఎస్సీ(బీటీజెడ్ సీ) స్టూడెంట్ సోనా మహమ్మద్ ఇద్రిస్ అయోషా సిద్దిక్ లు 10కి 10 జిపిఏ సాధించినట్లు తెలిపారు. 150 కి పైగా విద్యార్థులు 9 జీపీఏను సాధించారని అన్నారు.తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్, చైన్ సిస్టమ్ పథకాలు నమ్మి మోసపోకండి

### నాగారం సిఐ రఘువీర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారి శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, సూర్యాపేట డియస్పి ఉత్తర్వ్యూలతో తిరుమలగిరి లో జరిగిన కార్యక్రమంలో మండల ప్రజలను ఉద్దేశించి శ్రీ రఘువీర్ రెడ్డి, సిఐ ఆఫ్ పోలీస్ నాగారం మాట్లాడుతూ ప్రజలు చైన్ సిస్టమ్ పథకాలు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపనిలలో చేరి ఆర్ధికంగా మోసపోవద్దని, సూచించారు. ఒక్కరుగా చేరి మరలా ఒక్కొక్కరు ఇద్దరినీ చేర్పించే చైన్ సిస్టమ్ పథకాలు చట్ట విరుద్ధం అని, ఇట్టి పథకాలలో మొదట చేరిన వారు లాభపడినట్లు అనిపించినా తరువాత చేరిన వారితో పాటు అందరూ మోసపోతారని, ఇట్టి వాటిని ప్రోత్సహించినవారు, మరియు వాటిని నడిపిస్తున్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో చట్టపరమైన చర్యలకు బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమములో తిరుమలగిరి ఎస్సై వి . సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంలో టాస్క్ ఫోర్స్ బృందం దాడి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**



నిజామాబాద్ నగరంలోని ఓ ప్రాంతంలో గల వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ బృందం దాడి చేసింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు ఏసీపీ టాస్క్ ఫోర్స్ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీఐ టాస్క్ ఫోర్స్ అంజయ్య, సీసీఎస్ సిబ్బంది వ్యభిచార గృహంపై ముమ్మరంగా దాడి నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని 4 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పంచముఖి హనుమాన్ టెంపుల్ వెనుక ప్రాంతంలోని రోడ్ నెంబర్ 7లో ఆర్గనైజర్ 1, బాధిత రాళ్లు 2, కస్టమర్స్ 2, 6 సెల్ ఫోన్స్, రూ.5900ల నగదును పట్టుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం ఎస్ హెచ్ ఓ 4 టౌన్ ఎస్సై కి అప్పగించారు.

## గొట్టిపర్తిలో గ్రామసభ ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో గ్రామసభ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిగా సద్వినియోపరుచుకోవాలని కోరారు. అంతేకాకుండా గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క కొత్త రేషన్ కార్డు ని విడుదల చేయలేదని ఎద్దేవా చేశారు. అందువలన గత ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో దయానంద్, ఎంపీడీవో శేషు శర్మ,హౌగ్రామ ప్రత్యేక అధికారి , పంచాయతీ సెక్రెటరీ శ్రీ ధ ర్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోతి యాకయ్య, చింతకుంట్ల పరశురాం ,కొండ సాయి ,జలగం పరశురాం , జిలకర శ్రీను, అందే పరశురాం తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
23-01-2025


# అర్హులకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**అనర్హులకు రేషన్ కార్డు, మంజూరు చేస్తున్నారని, ప్రజల సమక్షంలో నిలదీత.**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోచ్చందులాల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామసభలో అధికారులతో ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ... రేషన్ కార్డు లేని అందరికీ గుర్తించి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. హృద్య పెన్షన్, ఒంటరి మహిళలకు పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించకుండానే కొంతమందికి రేషన్ కార్డు ఆన్లైన్లో ఎక్కించారని, అర్హులకు రేషన్ కార్డు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి సర్కార్ నీ హెచ్చరించారు.

# బోణీ కొట్టిన టీమిండియా




ఇంగ్లండ్ బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టి20లో ఆతిథ్య భారత జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్ల సిరీస్లో 1-0 ఆధిక్యాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన బట్లర్ 44 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్సలతో 68 పరుగులు చేశాడు. మిగతా వారిలో బ్రూక్ (17), ఆర్చర్ (12) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. ఆతిథ్య జట్టు బౌలర్లలో వరుణ్ మూడు, అర్ష్దీప్, హార్దిక్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు పడగట్టారు. తర్వాత బ్యాటింగ్కు దిగిన టీమిండియా 12.5 ఓవర్లలోనే కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ జట్టుకు శుభారంభం అందించారు. శాంసన్ 4 ఫోర్లు, సిక్స్తో 26 పరుగులు చేశాడు. చెలరేగి ఆడిన అభిషేక్ శర్మ 34 బంతుల్లోనే 8 భారీ సిక్సర్లు, 5 ఫోర్లతో 79 పరుగులు సాధించాడు.

## కోడి చెర్ల ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ల పగలగొట్టి ఆయిల్, రాగి చోరీ..

**16 లక్షల ఆస్తి నష్టం**



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

పొలాల గట్లల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల చోరీలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుండగా... ఇప్పుడు ట్రాన్స్ఫార్మర్ల దొంగలు ఎత్తిపోతల పథకాల ట్రాన్స్ఫార్మర్లపై కన్ను పడింది. మంజీరా నది నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం కోడిచెర్ల ఎత్తిపోతల పథకం సంబంధించిన రెండు ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి వాటిలో విలువైన ఆయిల్, రాగి చోరీకి పాల్పడ్డారు. ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ విలువ 8 లక్షల రూపాయలు ఉంటుందని, రెండు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి విలువైన రాగి, ఆయిల్ చోరీకి పాల్పడడంతో 16 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఈ పథకాన్ని పదేళ్ల క్రితం నిర్మించారు. పథకం ప్రారంభించడంలో అధికారుల జాప్యం వల్ల, కొడిచెర్ల ఎత్తిపోతల పథకాలు నిరూపయంగా పడి ఉన్నాయి. తీసుకొని ట్రాన్స్ఫార్మర్ల దొంగలు మంగళవారం రాత్రి ఎత్తిపోతల పథకం సంబంధించిన భారీ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి, లక్షల విలువ చేసి ఆయిల్, రాగి చోరీకి పాల్పడ్డారు. మంజీరా నది ఒడ్డున ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్లకు సరైన భద్రత లేకపోవడం వల్ల సులువుగా ఎత్తిపోతల పథకాల ట్రాన్స్ఫార్మర్ల చోరీలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే బాన్సువాడ మొదలుకొని బోధన్ వరకు మంజీరా నదిపై సుమారుగా 15 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వీటిపై పై దొంగల కన్ను పడే అవకాశాలు ఉన్నాయి. కోడిచెర్ల ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ల పగలగొట్టి విలువైన సామాగ్రి దొంగలించకపోయిన దొంగలను పోలీసులు పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రసభసగా కోటగిరి మండల కేంద్రం ప్రజా పాలన సభ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో నీ సొసైటీ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన గ్రామ పరిపాలన సభ రసభసగా మారింది. ఈ సందర్భంగాప్రజలుమాట్లాడుతూ10సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక ఇబ్బంది పడ్డాంప్రస్తుతం కూడా రేషన్ కార్డులు రాలే ఇలాంటి గ్రామసభలు ఎందుకుసుమారు 2000 అప్లికేషన్ రేషన్ కార్డ్ గురించి ఇస్తే కేవలం 230 రేషన్ కార్డులు మాత్రమే రావడం సిగ్గుచేటు రేషన్ కార్డులు ఇప్పించకుండా ఇప్పిస్తామంటూ ప్రతి ఎలక్షన్లో హామీలు ఇస్తున్న లీడర్లు మీబట్టేబాజ్ ,మోసపూరిత మాటలు పక్కన పెట్టండి న్యాయం చేసి రేషన్ కార్డులు ఇప్పించేటట్టు చేయండి అంటూ లీడర్లపై దూసుకుపోయిన జనం పోలీసుల పహారా మధ్యగ్రామసభ కోటగిరి ఎస్సై సందీప్ పోలీసు బలగాలతో వచ్చిజనంకు సముదాయించే ప్రయత్నం ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్న ఎస్సై సందీప్లీడర్లు అధికారుల మాటలపై తమకు నమ్మకం లేదంటూనిలదీసినగ్రామప్రజలుగత పది సంవత్సరాలుగా ప్రభుత్వం మోసం చేసింది ఈ ప్రభుత్వం కూడా మోసం చేయకుండా తమకు న్యాయం చేసి రేషన్ కార్డులు ఇవ్వండి లీడర్లు అధికారుల కల్లిబల్లి మాటలు మోసపూరిత మాటలు పక్కన పెట్టండి అంటూ మీ మాటలు నమ్మే పరిస్థితిలో మేము లేము మాకు న్యాయం చేయండి అంటూ గ్రామ ప్రజలు గ్రామసభలో దూసుకుపోయి నిలదీతలు, చేయడంతో రసభసగా సాగిన గ్రామసభఅధికారులు పాలకుల మాటలపై గుర్రు అన్న గ్రామ ప్రజలు, ఎలక్షన్లప్పుడు ఓట్లు వేసుకోవడంకోసంమాయమాటలు చెబుతారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులున్నారు

## బాన్సువాడ మున్సిపల్ 7వ వార్డు సంగమేశ్వర్ కాలనీలో ప్రజా పాలన వార్డు సభ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు సంగమేశ్వర కాలనీ దుర్గామాత ఫంక్షన్ హాల్ ఆవరణలో బుధవారం వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సుగౌండ ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డు సమావేశం నిర్వహించడం జరిగింది. బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకం చేశారు. సంగమేశ్వర్ కాలనీ ఏడవ వార్డు ప్రజలకు అవసరమున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు ,రైతు భరోసా, పథకాలతో పాటు ఇతర సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. కుల గణన సర్వేలో పేర్లు నమోదు చేయనివారు సైతం దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ప్రజలు గందరగోళానికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఆలోచించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందేలా చూసుకోవాలని కోరారు. వార్డు సభలో అవసరమాకు మౌలిక వసతుల కల్పనకు సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమాకు సంక్షేమ పథకాల దరఖాస్తులను ఉచితంగా అందజేశారు. ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలను స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్లో నమోదు చేసి, మరో మారు సమగ్ర స్థాయిలో సర్వే చేపట్టి, అర్హులైన లబ్ధిదారులందరికీ సంపూర్ణ స్థాయిలో న్యాయం చేకూరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి మల్లికార్జున్ రెడ్డి, మణికంఠ తో పాటు స్థానిక నాయకులు వారాల రమేష్, షేక్ ఫారుక్ ,నాటకారిరాజేష్ ,తోపాటు కాలనీవాసులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా పరిపాలన సభలో అధికారులను నిలదీసిన ప్రతిపక్ష బారాసనాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రజా పాలన భాగంగా అధికారులు గ్రామసభ నిర్వహించడం జరిగింది 6 గ్యారంటీలు 13 అమలు చేయడం లేదని 14 నెలలు గడుసున ప్రభుత్వం ప్రజలకు మభ్యపెడుతుంది కాలయాపన చేస్తుంది ఇదేనా ప్రజా పాలన బారాస ప్రభుత్వంలో అన్ని హామీలు అమలు చేయడం జరిగింది పేరుకే ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు కోసమే అడపాదడప ఇస్తామని ప్రజలకు మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయి ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని బారాస పార్టీ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గొడుసుల నర్సింలు గౌడ్, తెకుర్ల సాయిలు, మంగలి సాయి ,మోసిన్ ,చుంచు శేఖర్ , దేశభక్ సాయిలు, అల్లం గంగారం, తదితరులు, పాల్గొన్నారు.

## పొట్టి గుట్టలో గ్రామసభ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని వర్ని మండలంలోని పొట్టిగుట్ట తండాలో గ్రామసభ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తోపాటు నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నుండి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో గందరగోళం

- అధికారులను నిలదీసిన గ్రామస్తులు.. జాబితా పై అభ్యంతరం
- అర్హుల పేర్లు లేవంటూ ఆగ్రహం
- జవాబు చెప్పలేక తలలు పట్టుకున్న అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు గందరగోళంగా సాగాయి. సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా అనర్హులకు ఎలా కేటాయిస్తారని ప్రజలు నిలదీశారు. మండలంలోని తీర్మానపల్లి, ధర్మరావుపేట, లింగంపల్లి, వజ్జపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించగా, అర్హులమైన తన పేరు లేవని ప్రజలు నిరసన తెలుపుతూ వాగ్వాదానికి దిగారు. తిర్మన్ పల్లి గ్రామ సభలో గ్రామస్తుల ఆందోళనలతో విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఎమ్మార్వో గంగా ప్రసాద్ గ్రామానికి చేరుకుని ప్రజలకు నచ్చుజె చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ధర్మరావుపేట గ్రామ సభలో గ్రామస్తులు మాట్లాడుతూ.. అర్హుల జాబితా తప్పుల తడకగా ఉందని రేషన్ కార్డుల కోసం మీ సేవలో, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేయడం జరిగిందని ఇంటింటికీ తిరిగి సర్వే కూడా చేసినప్పటికీ తమ పేర్లను ఎందుకు నమోదు చేయలేదని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. మళ్ళీ దరఖాస్తు చేయండని అధికారులు అంటున్నారు. ఇంకా ఎన్ని సార్లు దరఖాస్తు చేయాలి ఇంకా ఎన్ని రోజులు కార్యాలయాల చుట్టూ మీ చుట్టూ తిరగాలని ధర్మరావుపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ యాదవ్ ప్రశ్నించారు. అది మా చేతుల్లో లేదని పై అధికారుల చేతిలో ఉందని సెక్రటరీ మాట దాట వేశారు, ఇందిరమ్మ ఇళ్లు ఎంపికలో గ్రామంలో 454 మందిని అర్హులను గుర్తించామని అధికారులు చెప్పారు. అందులో లబ్ధిదారులను ఎంపిక ఎలా చేస్తారో ఎవరు ఎంపిక చేస్తారో చప్పండని ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ యాదవ్ నిలదీయడంతో అది మా చేతుల్లో లేదని కంప్యూటర్ ఎంపిక చేస్తుందని ఎంపిడిఓ చెప్పడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. కంప్యూటర్ కి మా బాధలు ఎలా తెలుస్తాయని గ్రామస్తులు అడగడంతో అది మాకు తెలియదని ఎంపిడిఓ చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను భూమి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చారని అసలైన నిరుపేదలకు గుంట భూమి కూడా లేని నిరుపేదలను విస్మరించారని కాసేపు గ్రామసభను అడ్డుకున్నారు. అనర్హులను తొలగించి అర్హుల జాబితాను తయారు చేస్తామని అధికారులు చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అర్హులకు అదేవిధంగా చూడాలని కోరారు

TIMES OF VARTHA (23-01-2025)MADKAM_times of varha main (13-2).qxd 1/23/2025 5:56 AM Page 8



## రిపబ్లిక్ డే పరేడ్‌లో 26 శకటాలు

### ఇందులో 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలవి

### అలాగే పది కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల నుంచి




న్యూఢిల్లీ : జనవరి 26 రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొనేందుకు మొత్తం 26 శకటాలే అర్హత సాధించాయి. ఏపీతో పాటు 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు ప్రదర్శన జరగనుంది. వీటితో పాటు పది కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల శకటాలు ప్రదర్శన ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు– ఎకో ఫ్రెండ్లీ చెక్క బొమ్మలు), కర్నాటక (లక్కుండి: రాతి చేతిపనుల ఊయల), గోవా (గోవా: సాంస్కృతిక వారసత్వం), ఉత్తరాఖండ్ (ఉత్తరాఖండ్: సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడలు), హర్యానా ( భగవద్గీతను ప్రదర్శిస్తోంది), జారండ్ (స్వర్ణిమ్ జారండ్: ఎ లెగసీ ఆఫ్ హెరిటేజ్ అండ్ ప్రోగ్రెస్), గుజరాత్ (స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్), పంజాబ్ (పంజాబ్ జ్ఞాన భూమి), ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 – స్వర్ణిమ్ భారత్ విరాసత్ ఔర్ వికాస్), బీహార్ (స్వర్ణిం భారత్: విరాసత్ ఔర్ వికాస్ –నలంద విశ్వవిద్యాలయం), మధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్ కీర్తి: కునో నేషనల్ పార్క్– ది ల్యాండ్ చీతలు), త్రిపుర (శాశ్వత భక్తి: త్రిపురలో 14 దేవతల ఆరాధన – ఖర్చీ పూజ), పశ్చిమ బెంగాల్ ('లక్ష్మీ భండార్' అండ్ 'లోక్ ప్రసార్ ప్రకల్ప' – బెంగాల్‌లో జీవితాలను శక్తివంతం చేయడం, స్వావలంబనను పెంపొందించడం), చండీగఢ్ (చండీగఢ్: వారసత్వం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామరస్య సమ్మేళనం), ఢిల్లీ (నాణ్యమైన విద్య), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యూ (కుక్రి స్మారక చిహ్నంతో పాటు డామన్ ఏవియరీ బర్డ్ పార్క్ – భారత నావికాదళంలోని పరాక్రమ నావికులకు నివాళి) శకటాలను ప్రదర్శిస్తారు.

# రూ. 56,300 కోట్లు..

(మొదటి పేజీ తరువాయి)..

కృత్రిమమేధ డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు.. కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతామని ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌తో దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయి గా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ ఒప్పందంతో ఐటీ సేవల సామర్థ్యం పెరుగుతుంద ని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణలో ఐటీ సేవల ప్రమాణాలు మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. అమెరికా కేంద్రంగా రక్షణ రంగంలో వివిధ ఉ త్పత్తులు తయారుచేసే ప్రముఖ కంపెనీ జేఎసడబ్ల్యూ.. రాష్ట్రంలో రూ. 800 కోట్ల పెట్టుబడులు పెడతామని.. అధునాతన అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (యూఏవీ) తయారీ యూనిట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. అలాగే చెన్నైలో ప్రారంభమై ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన దిగ్గజ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్.. హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయ కుమార్‌తో సీఎం రేవంత్ చర్చల అనంతరం కంపెనీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లకు సంబంధించి కొత్త సెంటర్ ఏర్పాటు చేయనుంది. హైటెక్ సిటీలో 3.2 లక్షల చదరపుటడుగుల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటుచేస్తామని, దీంతో దాదాపు 5వేల మంది ఐటీనిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయని కంపెనీ తెలిపింది. కాగా.. ప్రపంచస్థాయి వసతులతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటుచేస్తామని సీఈవో విజయ్ కుమార్ తెలిపారు. తాజా నిర్ణయంతో నగరంలో హెచ్‌సీఎల్ కేంద్రాల సంఖ్య ఐదుకు పెరగనుంది.



### తెలంగాణలో డ్రైపోర్ట్

తెలంగాణలో డ్రై పోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని.. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పో ర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దావోస‌లో ప్రపంచ ఆర్థిక వేదిక, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ భేటీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. "తెలంగాణ అంటేనే బిజినెస్.. భారీ వ్యాపార అవకాశాలున్న రంగాల్లో పెట్టుబడులతో రండి.. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ప్రభు త్వం రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతుంది" అని రేవంత్ పేర్కొన్నారు. ప్రపంచస్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యసాధన కుసహకరించాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

## ఆందోళన చెందొద్దు, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి : బీపీ నాయక్

### గ్రామసభల వద్ద నాయక్ హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. పథకాలలో అర్హులందరినీ పారదర్శకంగా ఎంపిక చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఉందని, అసత్యాలకు, అపార్థాలకు, అపోహలకు తావునివ్వకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై కొందరు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని. ఇలాంటివారు వేరే విషయాల్లో రాజకీయం చేసుకోవాలి కానీ ఏళ్ల తరబడి సొంతింటి కోసం, రేషన్ కార్డుల కోసం, సంక్షేమ పథకాల కోసం ఎన్నో కలలు కంటున్నా పేదల ఆశలపై నీళ్లు చల్లొద్దని హితవు పలికారు. గ్రామసభ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా పేదలకు అందుబాటులో ఉండాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని నాయక్ భరోసా ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా సైనికుల ఎక్కడికక్కడ దరఖాస్తుదారులకు సహాయపడాలని కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులందరికీ ఇల్లు ఇస్తుంది ఎవరు అధైర్య పడద్దని భరోసానిచ్చారు.

## రావినూతల సొసైటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

- అసత్య ఆరోపణలను ఖండించిన సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ
- తాను చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక తనపై నిందలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి పరుస్తా


టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామ సహకార సంఘం సొసైటీ లో రైతులకు యూరియాను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ పై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. బుధవారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో రావినూతల సొసైటీని మండలంలోని ఆదర్శ సొసైటీగా తీర్చిదిద్దుతున్న తనపై కావాలని పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైనా వారు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. సోషల్ మీడియా లో అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లినున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## శాంతి నిలయంలో కలసాని వేదాన్స్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్




మండల కేంద్రంలోని శాంతి నిలయం లోని మానసిక వికలాంగుల సమక్షంలో బోనకల్ 108 పైలెట్ కాలసాని వెంకట్ రావు భవానిల రెండో కుమారుడు కాలసాని వేదాన్స్ మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మానసిక వికలాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలసాని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మానసిక వికలాంగుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శాంతి నిలయం సిస్టర్ అల్పి కి శాంతి నిలయం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలసాని బాబు, సులోచన, చేతుల తిరుపతరావు, అరుణ కాలసాని, పరశురాం, భార్గవి, నాగేశ్వరావు , భవాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సదుపాయం

### అభివృద్ధి ప్రధాత మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపిన పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండలంలోని అన్ని గ్రామాల ప్రజల గృహ విద్యుత్ వినియోగదారులకు పీఎంసూర్యఘర్ యోజన పథకం" క్రింద సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించడం వెను వెంటనే అములులో భాగంగా కలకోట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపీక చేసిన విషయం తెలిసిందే తాజాగా మండలం లోని గడపగడపకు" పీఎంసూర్యఘర్ యోజన పథకం" సర్వే కార్యక్రమాన్ని అమలు దిశగా పడుతున్న అడుగులకు అందుకు కృషీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.సమాచారాన్ని సేకరించెందుకు వచ్చిన విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తా..

- మార్కెట్‌లో చోటు చేసుకుంటున్న లోపాలను సవరిస్తా
- అన్నదాతల ఉత్పత్తులను ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పి ధరలకే విక్రయించుకునేలా చర్యలు చేపడతా
- వ్యవసాయ మార్కెట్ కమిటీ భువనగిరి చైర్మన్ కలకుంట్ల రేఖ బాబురావు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



ఆరుగాలం కష్టపడి అన్నదాతలు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్ పి ధరలకే విక్రయించుకునే విధంగా తాను పటిష్టమైన చర్యలు చేపట్టనున్నానని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కలకుంట్ల రేఖ బాబురావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 'రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ హ్యాండ్ లూ, చేనేత టెక్స్ టైల్స్ శాఖల రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఆమె టైమ్స్ ఆఫ్ వార్తతో మాట్లాడారు. అన్నదాతల ఉత్పత్తులను దళారుల చేతుల్లో నష్టపోకుండా తమ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రతి సీజనలో రైతుల పంటలకు నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నానని వివరించారు. మార్కెటింగ్ శాఖలో ఉన్న లోపాలను సవరించి భౌతికంగా రైతులు ప్రతి సీజన్లో నష్టపోకుండా చర్యలు చేపట్టడమే తమ ప్రథమ కర్తవ్యమని తెలిపారు. అదేవిధంగా రైతు బజార్ లో వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తాను తమ పాలకవర్గం సభ్యులందరూ రైతులు అండగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తనకు మార్కెట్ కమిటీ చైర్మన్గా పదవి ఇప్పించినందుకు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్ల ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అండగా ఉంటూ పాలన సాగించడమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. ఈ ప్రమాణ మహోత్సవానికి రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏజెంట్లు, వ్యాపారస్తులు అందరు హాజరై దీవించాలని కోరారు. రైతే రాజ్యమని నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## భార్యను ముక్కలుగా కోసి.. కుక్కర్‌లో ఉడికించి..

మొదటి పేజీ తరువాయి)..

హత్యచేయాలనే పథకంలో భాగంగానే అతడు సంక్రాంతి సెలవుల పేరుతో ఇద్దరు పిల్లల్ని తన అత్తగారింటికి పంపించాడు. మాధవి ఆచూకీ కోసం స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. 16న మాధవి ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయినట్లు ఏ ఫుటేజీలో కనిపించలేదు. దీంతో గురుమూర్తినే పోలీసులు అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించగా మాధవిని తానే హత్య చేసినట్లు అతడు అంగీకరించినట్లు తెలిసింది. దీన్ని ఇంకా పోలీసులు ధ్రువీకరించడం లేదు. రేపోమాపో అతడిని మీడియా ముందుకు తీసుకువచ్చి వివరాలు వెల్లడించే అవకాశమున్నట్లు తెలిసింది.

## పథకాలు అందకుంటే నిలదీయండి

మొదటి పేజీ తరువాయి)..

సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పజెప్పారని, మన ప్రాజెక్టును మన కంట్రోల్‌లోకి తీసుకోవాలని కోరారు. సాగర్ నుంచి నీళ్లివ్వకుండా రైతులపై పాలకులు పగ తీర్చుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానదిలో వాటాను కాపాడలేకపోయిందని తెలిపారు. ట్రిబ్యునల్‌లో మన వాదనలను బలంగా వినిపించాలని డిమాండ్ చేశారు. యాసంగిలో ఎస్సారెస్పీ నీళ్లివ్వకుండా పంటలను ఎడబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని అందించామని, జీరో ఫ్లోరైడ్‌గా మార్చామని, ఇదే విషయం సాక్షాత్తు పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారని, ఆయన అన్న సంక్రాంతి కూడా దాటి పోయిందని దుయ్యబట్టారు.

పథకాలు అందకుంటే నిలదీయండి : గ్రామసభల అనంతరం అర్హులకు నాలుగు పథకాలు అందకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ప్రజాపాలన, అభయహస్తం, కులగణన పేరుతో ఇప్పటికే పలు దఫాలుగా వివరాలు తీసుకున్నారని, మళ్లీ గ్రామసభల పేరుతో డ్రామాలు ఎందుకని ఆమె ప్రశ్నించారు. 60 లక్షల మంది సైనికులు ఉన్న కుటుంబం బీఆర్ఎస్ పార్టీ అని, అందరూ తలచుకుంటే కాంగ్రెస్ నేతలు తిరిగే పరిస్థితి ఉండదని, తమ పార్టీ కార్యాలయాలు, ఇండ్లపైకి వస్తామంటే భయపడే ప్రసక్తేలేదని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్, చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి)..

సమీపంలో కర్నాటక ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి వారిని ఢకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై తమకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక కోచ్‌లో హాట్ యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు చెలరేగాయని ఓ అధికారి చెప్పారు. భయాందోళనకు గురైన ప్రయాణికులు చైన్ లాగారని తెలిపారు. కొందరు ట్రాక్‌లపై దూకేసిన సమయంలో అటుగా వచ్చిన కర్నాటక ఎక్స్‌ప్రెస్ వీరిని ఢకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు వివరించారు.

### అందుకే పుష్పక్ ఎక్స్‌ప్రెస్ ఆగింది.. సెంట్రల్ రైల్వే

ఈ ఘటనపై సెంట్రల్ రైల్వే అధికారులు స్పందించారు. "ప్రయాణికులు చైన్ లాగడంతో లక్నో–ముంబయి (పుష్పక్ ఎక్స్‌ప్రెస్) రైలు ఆగింది. ఈ ట్రైన్ ఆగాక ఒక బోగీ నుంచి కొందరు ప్రయాణికులు దిగి మరో ట్రాక్‌పైకి వెళ్తున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు–ఢిల్లీ (కర్నాటక ఎక్స్‌ప్రెస్) రైలు ప్రయాణికుల్ని ఢకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు పంపాం. ఘటనా స్థలికి విపత్తు సహాయక రైలు బయల్దేరింది" అని తెలిపారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999